# బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


విప్ గంపగోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న శాబ్దిపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి, నవంబర్ 13 : జిల్లా కేంద్రంలోని విప్ గంప గోవర్ధన్ నివాసంలో కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి విప్ గంపగోవర్ధన్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సుమారు 30 మంది పార్టీలో చేరారని అన్నారు. కామారెడ్డి ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, మాజీ జడ్పీటీసీ నిమ్మ మోహన్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు సిద్ధిరాములు, గణేశ్‌గౌడ్, కిష్టాగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, పరశురాం, నాయకులు పాల్గొన్నారు.

**జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో..**

బీబీపేట్, నవంబర్ 13 : బీబీపేట్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చిట్టాపురం సంతోష్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. తుజాల్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా జడ్పీ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతిగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాశెట్టి నాగేశ్వర్, జనార్దన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భూమాగౌడ్, ఉపాధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రంజిత్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజు, స్వామి, పరశురాములు, సుధాకర్, నరేశ్, రవి పాల్గొన్నారు.

**ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో..**

మాచారెడ్డి, నవంబర్ 13 : పాల్వంచ మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన 50 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం, సర్పంచ్ లింగారెడ్డి, ఆర్‌బీఎస్ మండల చైర్మన్ భూక్యా నర్సింహులు, మల్లారెడ్డి, గంగారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్.. నోరు అదుపులో పెట్టుకో

- కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకోం
- బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక


భిక్కనూరులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి


రాజంపేటలో మాట్లాడుతున్న నల్లవెల్లి అశోక్

భిక్కనూరు/రాజంపేట్/ దోమకొండ/మాచారెడ్డి/ బీబీపేట్, నవంబర్ 13 : సీఎం కేసీఆర్‌పై పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దురుసుగా మాట్లాడితే ఊరుకునేది లేదని, ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. నియోజకవర్గంలోని భిక్కనూరు, రాజంపేట్, దోమకొండ, మాచారెడ్డి, బీబీపేట్ మండల కేంద్రాల్లో సోమవారం వేర్వేరుగా నిర్వహించిన విలేకరుల సమావేశాల్లో పార్టీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడారు. మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా? 24 గంటలు ఇచ్చే కేసీఆర్ ప్రభుత్వం కావాలో ప్రజలు తేల్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు ఎప్పుడు వచ్చేదో.. ఎప్పుడు పోయేదే తెలిసేది కాదన్నారు. లో వోల్టేజీతో ట్రాన్స్‌ఫార్మర్లు, బోరు మోటర్లు తరచూ కాలిపోయేవని గుర్తుచేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలపాటు నాణ్యమైన కరెంటును సరఫరా చేస్తున్నదని తెలిపారు. కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. పీసీసీ చీఫ్‌కు వ్యవసాయంపై ఏమాత్రం అవగాహన ఉన్నదో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రేవంత్ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరే ఉన్నాయని అన్నారు. 24 గంటల కరెంట్ వద్దన్న కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే కరెంట్ కష్టాలు తప్పవని అన్నారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు.


దోమకొండలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు గండ్ర మధుసూదన్‌రావు


బీబీపేట్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్


మాచారెడ్డిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం

# జోరుగా కొనసాగుతున్న ప్రచారం


దోమకొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కామారెడ్డి/బీబీపేట్/కామారెడ్డి రూరల్/దోమకొండ, నవంబర్ 13 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సోమవారం కామారెడ్డిలోని 47వ వార్డులో ప్రచారం నిర్వహించారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు గైని శ్రీనివాస్ గౌడ్, బల్వంత్ రావు, గెరిగంటి లక్ష్మీనారాయణ, కుంబాల ప్రభాకర్, కాకర్ల రవి, చింతల రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీబీపేట్ మండ లంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. కామారెడ్డి మండలం శాబ్దిపూర్‌లో నిర్వ హించిన ప్రచారంలో సర్పంచ్ పస్తం మాదమ్మ పరశురాం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొ న్నారు. దోమకొండ మండలంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్క్రూటినీలో 12 మంది అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

కామారెడ్డి, నవంబర్ 13 : కామారెడ్డి జిల్లాలోని మూడు నియోజకవర్గంలో 95 నామినేషన్లు వేసినట్లు కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలో 58 నిమినేషన్లు వేయగా ఆరు రిజెక్ట్ అయ్యాయని తెలిపారు. జుక్కల్‌లో 23 నామినేషన్లు వేయగా నాలుగు, ఎల్లారెడ్డిలో 14 నామినేషన్లు వేయగా రెండు తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. మొత్తం 95 నామినేషన్లకుగాను 12 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని వెల్లడించారు.

**బాన్సువాడలో రెండు..**

బాన్సువాడ, నవంబర్ 13 : నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో 19 నామినేషన్లకుగాను రెండు రిజెక్ట్ అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి భుజంగరావు సోమవారం ఒక ప్రకనలో తెలిపారు.

## నిజామాబాద్ జిల్లాలో 26 నామినేషన్లు..

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 13 : నిజామాబాద్ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దాఖలైన నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ సోమవారం నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. 26 మంది అభ్యర్థులు దాఖలు చేసిన అన్ని సెట్ల నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయని వెల్లడించారు. ఆరు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 128 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా.. స్క్రూటినీలో 26 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. 102 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని స్పష్టం చేశారు. ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 21 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా.. ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని పేర్కొన్నారు. బోధన్ నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా.. 8 మంది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని వివరించారు. బాన్సువాడ సెగ్మెంట్‌లో 17 మంది అభ్యర్థులవి చెల్లుబాటు కాగా.. ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని, నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్‌లో 23 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా.. 8 మంది అభ్యర్థులవి తిరస్కరణకు గురయ్యాయని, రూరల్ నియోజకవర్గంలో 17 మంది అభ్యర్థుల నామపత్రాలు చెల్లుబాటు కాగా.. ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు వివరించారు. బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 9 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని, ఇద్దరు అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు.

## నేడు మాచారెడ్డి మండలంలో ప్రభుత్వ విప్ ప్రచారం

మాచారెడ్డి, నవంబర్ 13 : మండలంలోని ఎల్లంపేట, బంజపల్లి, సోమార్‌పేట, రత్నగిరిపల్లి గ్రామాల్లో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలకు కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్థికసాయం అందజేత

భిక్కనూరు, నవంబర్ 13 : భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన కాసాల గాలాగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదివారం పరామర్శించి రూ.25 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. సిద్ధరామేశ్వర నగర్ గ్రామానికి చెందిన చాకలి రాంబాయి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ నాయకుల ద్వారా కుటుంబ సభ్యులకు అందించారు. ఆయన వెంట సీడీసీ డైరెక్టర్ మల్లారెడ్డి, ఉప సర్పంచ్ భిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ బుర్రి గోపాల్, విండో వైస్ చైర్మన్ మద్ది స్వామి, బీఆర్ఎస్ నాయకులు మల్లేశం, తిరుపతి, లింగం, పండరి పాల్గొన్నారు.

## బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం

భిక్కనూరు, నవంబర్ 13: మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో బుత్‌స్థాయి కమిటీ సభ్యులు, కార్యకర్తలతో ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న 17 రోజులపాటు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓట్లు వేయించాలన్నారు. కేసీఆర్‌ను కామారెడ్డి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలిపించుకుంటే జిల్లా మొత్తం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సమావేశంలో ఎంపీపీ గాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్ తునికి వేణు, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగభుషణంగౌడ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రామచంద్రం, వైస్ ఎంపీపీ యాదగిరి, విండో చైర్మన్ భూమయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజమౌళి, టౌన్ అధ్యక్షుడు మల్లేశం, ఉప సర్పంచ్ నరేశ్, జాగృతి యువజన విభాగం అధ్యక్షుడు శ్రీరాం వెకటేశం, నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.